క్లుప్తంగా

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి

గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలవేణి కనకయ్య కుటుంబ సభ్యులను పార్టీ యువజన నాయకుడు, చొక్కారావుపల్లె గ్రామ ఉపసర్పంచ్ అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల కనకయ్య అనారోగ్యంతో మృతిచెందగా యాభై కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంప మహేశ్, తిప్పర్తి పరిపూర్ణ చారి, కుసుంభ తిరుపతి, వజ్ర నరేష్, బామండ్ల ఆంజనేయులు, తుమ్మ చందు, సంతోష్, వెంకటరమణ పాల్గొన్నారు.

నియామకం



ఎన్నికైన నూతన కమిటీల సభ్యులు

హుజూరాబాద్: పట్టణంలోని 27వ వార్డులో శనివారం కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కమిటీలను నియామించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ముషం మార్కండేయ, బీసీ కుల కమిటీ అధ్యక్షుడిగా కుడికల అశోక్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా చెరుకు లచ్చవ్వ, మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా ఎండీ యాకూబ్, యువజన విభాగం అధ్యక్షుడిగా యంసాని శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షురాలిగా మోకిలి మమత, రైతు విభాగం అధ్యక్షుడిగా మొకిలి లింగన్న, ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా అలిసెరి మహేశ్వర్, సోషల్ విభాగం అధ్యక్షుడిగా మూల వెంకటరమణ నియామకమయ్యారు. కార్యక్రమంలో నాయకులు చొల్లేటి రాజన్న, తాళ్లపెల్లి రాములు, గసిరెడ్డి రాంరెడ్డి, బల్లు పున్నం చందర్, గంగిశెట్టి అనంత రాజు, బెజగం ఇంద్రకరణ్, ఎండీ ఇసాక్, తిప్పబతిని చంద్రయ్య, అధాం, యల్ల చంద్రశేఖర్, తల్లపెల్లి రాజేష్, సర్ధన పోశశ్రీట్టి, మూల సాయి కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన మాజీ ఎంపీ

చొప్పదండి: మండలంలోని కొలిమికుంటకు చెందిన ఎంపీటీసీ తోట కోటేశ్ కుమార్తె కీర్తన పదో తరగతిలో 10 జీపీఏ సాధించగా మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ శనివారం అభినందించారు. వెంట సంపత్, వీరేశం, కళ్యాణ్, సాయివరుణ్ రెడ్డి, కృష్ణ, విఠల్, మహేందర్‌రెడ్డిలున్నారు.

శ్రీనివాస్‌కు నివాళి

రామడుగు: మండలంలోని షానగర్ గ్రామానికి చెందిన బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు మినుకుల శ్రీనివాస్ గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. మాజీ మంత్రి, బీజేపీ నాయకుడు సుద్దాల దేవయ్య శ్రీనివాస్ మృతదేహానికి నివాళి అర్పించారు. వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షు డు ప్రభాకర్‌యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, నాయకులు పురంశెట్టి చంద్రమౌళి, వెంకటేశ్, కట్ట రవీందర్, అంజిబాబు, తిరుపతి ఉన్నారు.

కొనసాగుతున్న నిరసన

జమ్మికుంట: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరకుండా నిరసనలు కొనసాగిస్తున్నారు. సీఎస్ శాంతకుమారి శనివారం మధ్యాహ్నం వరకు విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ విధుల్లో చేరలేదని జమ్మికుంట ఎంపీవో సతీష్‌కుమార్ తెలిపారు. మండలంలో 20 జీపీలకు ఇరవై మంది కార్యదర్శులు ఉన్నారు. ఆరుగురు రెగ్యులర్, ఒకరు ఓపీఎస్, 13 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ భద్రత, ఇతర సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో నిరసన చేస్తున్నారు. 8న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటీసుల ద్వారా మండలంలోని మాచనపల్లి, వెంకటేశ్వరపల్లి కార్యదర్శులు విధుల్లో చేరారు.

హుజూరాబాద్‌రూరల్: గ్రామాలాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ శనివారం ప్రకటనలో కోరారు. ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారన్నారు. పల్లెల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుంటే ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు.

అట్టహాసంగా ప్రారంభించి..

- పూర్తిస్థాయిలో విస్తరించలేదు
- నియోజకవర్గంలోని చల్లూరు పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా పథకం
- ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్న పేదలు

హుజూరాబాద్‌రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం కొత్తగా ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రారంభించింది. పథకాన్ని పూర్తి స్థాయిలో విస్తరించకపోవడంతో మహిళలు వివిధ రోగాలతో ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్నారు. నియోజకవర్గంలో కేవలం చల్లూరు పీహెచ్‌సీలోనే పథకం ప్రారంభించారు. మరెక్కడ ప్రారంభించకపోవడంతో వేలాది మంది మహిళలు ఎదురుచూస్తున్నారు.

పథకం అమలైతే అందనున్న సేవలు

మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాదారణ పరీక్షలు, ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ల స్క్రీనింగ్ నిర్వహిస్తారు. థైరాయిడ్ పరీక్ష, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించడం, అయోడిన్ సమస్య, ఫోలిక్‌యాసిడ్, ఐరన్‌లోపంతోపాటు విటమిన్ బీ12, విటమిన్ డీ పరీక్షలు చేసి చికిత్స, మందులు అందజేస్తారు. అలాగే మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల పరీక్షలు చేస్తారు. మెనోపాజ్ దశకు సంబంధించి పరీక్షలు, అవసరమైన వారికి హార్మోన్ రీప్లేస్మెంట్ థెరపీ చేయడంతోపాటు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. నెలసరి, సంతాన సమస్యలపై ప్రత్యేక పరీక్షలు, వైద్యం, అవసరమైనవారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు, బరువు నియంత్రణ, యోగా, వ్యాయామం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.



చెల్పూర్ పీహెచ్‌సీలో మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

పేదలకు ఎంతో మేలు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా ప థకం మా లాంటి పేదలకు ఎంతో మేలు చేస్తుంది. పట్టణాలకు వెళ్లి ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేని వారి కోసం పథకం ప్రవేశపెట్టడం అదృష్టం. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– అనపురం మణెమ్మ, దమ్మక్కపేట

అధికారులు స్పందించాలి



ఆరోగ్య మహిళా పథకాన్ని వెంటనే ప్రారంభించి ఉచిత వైద్య పరీక్షలు చేయాలి. స్థానికంగా ఉన్న పీహెచ్‌సీలో ఇంకా ప్రారంభంకాలేదని చెబుతున్నారు. అప్పులు చేసి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. అధికారులు మా మొర ఆలకించి స్పందించాలి.

– బండ రాధ, రంగాపూర్

ఆరోగ్య మహిళతో భరోసా



పైలెట్ ప్రాజెక్ట్‌గా వీణవంక మండలం చల్లూరులో ప్రారంభించాం. త్వరలోనే అన్ని పీహెచ్‌సీల్లో అమలు చేస్తాం. క్యాన్సర్‌లోని రకాలను మహిళలు గుర్తించలేరు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే ఉచితంగా పరీక్షలు చేసి అవగాహన కల్పిస్తాం. సరైన సమయంలో చికిత్స అందించడానికి ఆరోగ్య మహిళా కార్యక్రమం తోడ్పడుతుంది. అవకాశాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలి.

– బానోతు చందు, డిప్యూటీ డీఎంహెచ్‌వో, హుజూరాబాద్

సుజాతమ్మ స్మారక పురస్కారం అందజేత

కరీంనగర్ కల్చరల్: ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ చేతులమీదుగా డాక్టర్ ముదుగంటి సుధాకర్‌కు సుజాతమ్మ స్మారక పురస్కారం అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ విరూపాక్ష స్వామి, రచయిత మురళీమోహన్ రాజు, నిర్వాహకులు లయన్ ఎస్.రామచంద్రరావు, కె.రఘుకాంతరావు, ఎస్.విజయలక్ష్మి, డాక్టర్ రాధాకుసుమ, పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయాల్లో దీక్షాపరుల సందడి

కరీంనగర్ కల్చరల్: పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని పలు హనుమాన్ ఆలయాల్లో దీక్షాపరుల సందడి నెలకొంది. జై శ్రీరాం, జై హనుమాన్ నామస్మరణ, భజనలతో పరిసరాలు మార్మోగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భిక్షలు ఏర్పాటు చేశారు. అర్చకులు, గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకున్నారు. ఈ సందర్భంగా దీక్షాపరుల కుటుంబసభ్యులు, భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. దీక్షాపరులు కొందరు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆంజనేయస్వామి ఆలయాలకు, మరికొందరు విజయవాడ, భద్రాచలం, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాలకు తరలివెళ్లారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు: పల్లెల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో శనివారం రూ. 44 లక్షలతో నిర్మించనున్న మున్నూరుకాపు, అంబేడ్కర్, కుమ్మరి, మహిళ సంఘాల భవనాలు, సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ... గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, ఎస్సీ, ఎస్టీ జిల్లా కమిటీ సభ్యుడు తడగొండ నర్సింగ్‌బాబు, సర్పంచ్ బక్కశెట్టి నర్సయ్య, నాయకులు కలిగేటి లక్ష్మణ్, కర్బూజ తిరుపతిగౌడ్ పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

చొప్పదండి: పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే శనివారం అభినందించారు. మండలంలోనే 10జీపీఏ సాధించిన ఏకైక పాఠశాలగా నిలవడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోల రమేశ్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దేశాయిపేటకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిరంజీవి గుండెపోటుతో మృతి చెందగా ఎమ్మెల్యే శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యార్థులు కరాటే నేర్చుకోవాలి



కరాటే శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న ఎస్సై

హుజూరాబాద్: వేసవి సెలవులను వృథా చేసుకోకుండా విద్యార్థులు కరాటే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ ఆసిఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని కాకతీయ పాఠశాలలో గ్లోబల్ షోటోకాన్ కరాటే డూ ఇండియా జిల్లా అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాలికలకు కరాటే ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందు పట్ల జనార్దన్, బీఆర్ఎస్ నాయకులు ఖాలీద్‌హుస్సేన్, న్యూ కాకతీయ స్కూల్ డైరెక్టర్ గోపాల్, మహాత్మా జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ కొల్లిపాక సమ్మయ్య, కేసీఆర్ సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ చందు, న్యాయవాది కొతూరి రమేష్ తదితరులు ఉన్నారు.

గురుకులాలు దేశానికి ఆదర్శం



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

గంగాధర: రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మైనారిటీ గురుకుల విద్యాలయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. పదోరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన మధురానగర్ చౌరస్తాలోని తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యార్థులను శనివారం ఎమ్మెల్యే రవిశంకర్ అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి ప్రభుత్వం గురుకుల విద్యాలయాలను ప్రారంభించిందని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వారుణి, విద్యార్థులు ఉన్నారు.

నిరంతర ప్రక్రియగా అభివృద్ధి పనులు

- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్



పనులు ప్రారంభిస్తున్న మంత్రి, మేయర్

కరీంనగర్ కార్పొరేషన్: తెలంగాణ వచ్చిన తొమ్మిదేళ్లలో కరీంనగర్ రూపురేఖలు మారిపోయాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు నిరంతరం ప్రక్రియగా సాగుతున్నాయని పేర్కొన్నారు. నగరంలోని 17వ డివిజన్ శ్రీరాంనగర్ కాలనీ, కురుమవాడల్లో రూ.50 లక్షల సాధారణ నిధులతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు శనివారం భూమిపూజ చేశారు. గత ప్రభుత్వాల హయాంలో కుంటుపడ్డ అభివృద్ధి తెలంగాణ వచ్చాక వేగవంతమైందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నగరంలోని ప్రతీ డివిజన్‌లో ఎక్కడచూసినా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్ కోల భాగ్యలక్ష్మి, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు

గన్నేరువరం: పెళ్లి బరాత్‌లో ఇద్దరు వ్యక్తులపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేందర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లిలో శుక్రవారం రాత్రి రెండు పెళ్లి బృందాలు బరాత్ నిర్వహించాయి. ఈ సమయంలో గుండ్లపల్లికి చెందిన క్షేత్రం సాయి, బెజ్జంకి మండలం వడ్లూరు, తోటపల్లి గ్రామాలకు చెందిన బాణాల భానుప్రకాశ్‌రెడ్డి, రాజు తనతోపాటు తన అల్లుడు కుమ్మరి ప్రశాంత్‌రెడ్డిపై దాడి చేశారని బేతెల్లి రాజేందర్‌రెడ్డి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేందర్ పేర్కొన్నారు.

బధిర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

కరీంనగర్ కల్చరల్: ప్రభుత్వ బధిరుల(మూగ, చెవిటి) ఆశ్రమ పాఠశాల కరీంనగర్‌లో ప్రవేశానికి 2023–24 విద్యాసంవత్సరానికి గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపా ల్ కె.నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ మీడియంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు, తెలుగు మీడియంలో 1 నుంచి 10వ తరగతి వరకు ఖాళీలు ఉన్నాయన్నారు. ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజా మాబాద్, వరంగల్ జిల్లాల్లోని బధిర విద్యార్థులకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 90000 13639, 96668 68755 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

‘రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి’

విద్యానగర్: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, యాదవులను కించపరిచేలా మాట్లాడిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని యాదవ సొసైటీ కరీంనగర్ పట్టణ అధ్యక్షులు సందబోయిన ప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్‌లోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్ల, కురుమలంటే గొర్రెలు కాసుకునే వాళ్లు అనుకోవద్దని, తమ జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. సొసైటీ కమిటీ సభ్యులు జంగా కొమురయ్య, గాదం శ్రీనివాస్, ముక్కెర ప్రణయ్, రాధారపు కుమార్, శ్రీధర్, అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌వాసికి డాక్టరేట్

సప్తగిరికాలనీ: కరీంనగర్‌లోని సుభాషనగర్‌కు చెందిన కె.చిరంజీవికి జేఎన్టీయూ హైదరాబాద్ డాక్టరేట్ ప్రకటించింది. ఆయన జేఎన్టీయూహెచ్ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కె.సాహు ఛత్రపతి పర్యవేక్షణలో న్యూరల్ నెట్‌వర్క్స్ విభాగంలో కంజెషన్ కంట్రోల్ ఇన్ సోషల్ బేస్డ్ డిలే టాలెరెంట్ నెట్‌వర్క్స్ యూజింగ్ కాస్ట్ ఆప్టిమైజేషన్ అండ్ కొలాబరేటివ్ క్యాచీ రూటింగ్ మెకానిజం అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించారు. ప్రస్తుతం చిరంజీవి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

మంత్రి గంగులకు స్వాగతం పలికిన సర్పంచ్



పుష్పగుచ్ఛం అందిస్తున్న సర్పంచ్

రామడుగు: మండలంలోని వెలిచాల నుంచి కరీంనగర్, జగిత్యాల ప్రధాన రహదారికి వెళ్లే మధ్యలో కొత్తపల్లి గ్రామ శివారులోని వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణ పనుల ప్రారంభానికి వచ్చిన మంత్రి గంగుల కమలాకర్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ వీర్ల సరోజనప్రభాకర్‌రావు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



గన్నేరువరంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు



జమ్మికుంటలో..

గన్నేరువరం: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా గన్నేరువరంలో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్కూరి అనంతరెడ్డి, ఉప సర్పంచ్ అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎస్సీ, బీసీ సెల్ మండల అధ్యక్షులు అనిల్, రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ... ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీకి కాంగ్రెస్ గెలుపు చెంపపెట్టు అని, రాష్ట్రంలో పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాక్షుడు సాయిని రవి, హుజూరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాక్షుడు సజ్జద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి, నాయకులు సుంకరి రమేష్, ఎండీ ఇమ్రాన్, పింగిళి రాకేశ్, ముద్దమల్ల రవి, చిట్యాల శంకర్, సన్ని, రామకృష్ణ, నేహల్, మహేష్ ,నవీన్, కిరణ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో 136 స్థానాల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఇల్లందకుంటలో పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. నాయకుడు వంగ రామకృష్ణ మాట్లాడుతూ... ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితంగానే కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీతో ప్రజలు బ్రహ్మరథంపట్టారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గూడెపు ఓదెలు, ఆరెల్లి రమేష్, రామ్‌రెడ్డి, గడ్డి శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, సప్పీ రవి, స్వామి, కనకయ్య, మంకు ఐలయ్య, సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ, పెద్దిశివ, సందీప్‌రెడ్డి, బుర్ర శరత్, అఖి, మధు తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో శనివారం రాత్రి కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కరీంనగర్–వరంగల్ రహదారిపై స్వీట్లు పంపిణీ చేస్తూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సదానందం, తిరుపతి, రాజయ్య, సంతోష్, వీరస్వామి, తదితరులు ఉన్నారు.

చిత్ర కథ: బస్ షెల్టర్లు లేక ఎండలో ఇబ్బందులు



స్మార్ట్‌సిటీలో భాగంగా కరీంనగర్‌లోని వివిధ ప్రాంతాల్లో ప్రజా అవసరం లేనప్పటికీ బస్‌షెల్టర్లు ఏర్పాటు చేశారు. అవసరం ఉన్నచోట మరవడంతో ప్రజలు, విద్యార్థులు బస్సుల కోసం ఎండలో నిల్చొని, ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. వెంటనే బస్‌షెల్టర్లు నిర్మించాలని కరీంనగర్ వాసులు కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్

ఆధ్యాత్మికం

హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలి

రామడుగు: కరీంనగర్‌లో ఆదివారం హిందూ ఏక్తా యాత్ర నిర్వహించనున్నారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు కట్ట రవీందర్, ఒంటెల కరుణాకర్‌రెడ్డి, జిన్నారం విద్యసాగర్ మాట్లాడారు. హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారీ సంఖ్యలో హిందువులు యాత్రకు తరలిరావాలనివిజ్ఞప్తి చేశారు.



రామడుగు: పూజలు చేస్తున్న హనుమాన్ స్వాములు

కొక్కెరకుంటలో ప్రత్యేక పూజలు

మండలంలోని కొక్కెరకుంట గ్రామం హనుమాన్ దేవాలయంలో శనివారం హనుమాన్ స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హోమం, అభిషేకాలు, పంచామృతాభిషేకం నిర్వహించారు.

ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు స్థలం ఇవ్వండి

కరీంనగర్ కల్చరల్: మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా ఆ తీర ప్రాంతంలో 108 ఫీట్ల ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని నగరానికి చెందిన హనుమాన్ దీక్షాపరులు కోరారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం అందించారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు హనుమాన్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బోగ శ్రీనివాస్ తెలిపారు. సమితి కార్యదర్శి గొట్టిముక్కుల రవీందర్, ప్రచార కార్యదర్శి జక్కని లోకేందర్, కటకం ప్రసాద్, వేముల శ్రీనివాస్, సాయి, కుమారస్వామి, సుధాకర్‌రెడ్డి, సిద్ధార్థ, రమణారెడ్డి, శ్రీనివాస్, హనుమాన్ ప్రసాద్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.